విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26



# నర్సీపట్నం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ చింతకాయల విజయ్



# నర్సీపట్నంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

**అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతున్న చైర్‌పర్సన్ అభ్యర్థి పద్మావతి**

**నర్సీపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది**



నర్సీపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి శుక్రవారం 7, 8, 9 వార్డులలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వార్డులలో జనసంద్రంతో కిక్కిరిసిపోయిన ఈ ప్రచారంలో మహిళలు, యువత, సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని పద్మావతి గారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను ఆమె ప్రజలకు వివరించారు (తరువాయి 8వ పేజీలో)

# మహిళా నాయకత్వానికి కూటమి ప్రాధాన్యత ఇస్తోంది

**మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణితో సహా కూటమి అభ్యర్థులను బలమైన మెజారిటీతో గెలిపించుకోవాలి**

**రూ. 4,000 కోట్ల అభివృద్ధి పనుల పురోగతికి సమర్థులైన కార్పొరేటర్లను ఎన్నుకోవాలి : ఎం.పి శ్రీభరత్**

**40 వార్డు ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఎం.పి.మతుకుమిల్లి శ్రీభరత్...**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

నగర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ. 4,000 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల అమలులో జీవీఎంసీ కీలక పాత్ర పోషిస్తోందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని 40వ వార్డు నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలో జనసేన పార్టీ అభ్యర్థి భీశెట్టి వసంతలక్ష్మి, కూటమి మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణికి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు (తరువాయి 8వ పేజీలో)

# జాతీయ స్థాయి హ్యాక్‌థాన్‌లలో గీతం విద్యార్థుల ప్రతిభ




విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

కృత్రిమ మేధకు సంబంధించిన సరికొత్త ఆలోచనలపై న్యూఢిల్లీ మరియు కలకత్తాలలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి హ్యాక్‌థాన్ పోటీలలో గీతం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. కలకత్తాలో జరిగిన జిడిజి టెక్‌స్ప్రింట్ హ్యాక్‌థాన్‌లో 300 కంటే ఎక్కువ టీమ్‌లతో పోటీపడి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఐదుగురు బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు. చెన్న కేశవ్ ముప్వ, ఉమాసాయిశ్రీమశీన, (తరువాయి 8వ పేజీలో)

# ఖైదీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

**కేంద్రీయ జైలు, శక్తి సదన్‌లో డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు**

**మహిళలకు చట్టాలపై అవగాహన.. ఉచిత న్యాయసేవలను వినియోగించుకోవాలని పిలుపు**



విశాఖ లీగల్, అక్టోబరు 23, ప్రభాత వార్త:

ఖైదీల హక్కుల పరిరక్షణ, బాధిత మహిళలకు న్యాయ సహాయం, అర్హులైన వారందరికీ ఉచిత న్యాయసేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు గురువారం విశాఖపట్నంలోని కేంద్రీయ కారాగారం, శక్తి సదన్, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా ప్రాంగణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలు, విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి.శ్రీనివాస్ సూచ నల మేరకు ఈ పర్యటన చేపట్టారు. ఆయా కేంద్రాల్లో అందుతున్న సేవలు, వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

**ఖైదీల సమస్యల పరిష్కారానికి చర్యలు**

తొలుత విశాఖపట్నం కేంద్రీయ కారాగారాన్ని (తరువాయి 8వ పేజీలో)

# మేయర్ పీఠంపై మహా సంగ్రామం!





## కూటమి-వైఎస్సార్‌సీపీలకు ప్రతిష్టాత్మక పోరు

(ప్రభాతవార్త - విశాఖపట్నం)

మహా విశాఖ నగరపాలక సంస్థ మేయర్ పీఠం అధికార కూటమి, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. నగర రాజకీయాల్లో ఆధి పత్యాన్ని చాటుకునేందుకు ఇరు పక్షాలు వ్యూహాలకు పదును పెడుతుండగా, మేయర్ అభ్యర్థులు డాక్టర్ ముక్కా శ్రావణి, వరుదు కల్యాణి ప్రచారంలో నువ్వా నేనా అన్నట్లుగా ముందుకు సాగుతున్నారు. నవంబర్ 1న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ఇరు పక్షాలు ప్రచారాన్ని ముమ్మరం

## ప్రచారంలో నువ్వా నేనా అంటున్న కల్యాణి-శ్రావణి

చేస్తున్నాయి. మేయర్ పీఠాన్ని దక్కించు కోవడం ద్వారా నగర రాజకీయాలపై తమ పట్టును నిరూపించుకోవాలని కూటమి, వైఎస్సార్‌సీపీలు భావిస్తున్నాయి. దీంతో మేయర్ అభ్యర్థుల విజయాన్ని ఇరు పక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. వార్డు అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. స్థానిక నాయ కులు, ముఖ్య నేతలు రంగంలోకి దిగి తమ అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను కలుస్తున్నారు. కూటమి తరపున డాక్టర్ ముక్కా శ్రావణి, వైఎస్సార్‌సీపీ (తరువాయి 8వ పేజీలో)

# కూటమిలో రెబల్స్ సెగ!

**బుజ్జగింపులకు దిగుతున్న నేతలు.. పార్టీల మధ్య పెరుగుతున్న విభేదాలు**

**టీడీపీ--జనసేన మధ్య సమన్వయంపై చర్చ**

**విశాఖ దక్షిణం, పెందుర్తి, అనకాపల్లిలో ఇదే హాట్‌టాపిక్!**

(విశాఖపట్నం, ప్రభాతవార్త)

జీవీఎంసీ ఎన్నికల వేళ అధికార కూటమిలో రెబల్స్ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారుతోంది. అభ్యర్థుల ఎంపికతో మొదలైన అసంతృప్తి, ఇప్పుడు కూటమి పార్టీల మధ్య సమన్వయం, పరస్పర విభేదాల చర్చకు దారితీస్తోంది. రెబల్స్‌ను బుజ్జగించి పోటీ నుంచి తప్పించేందుకు, పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చేలా ఒప్పించేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అసంతృప్తి పూర్తిగా సద్దుమణిగిందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

టికెట్లు ఆశించిన కొందరు నేతలకు అవకాశం దక్కకపోవడం, అభ్యర్థుల ఎంపికలో తమకు ప్రాధాన్యం ఇవ్వలేదనే భావనతో మరికొందరు అసంతృప్తిగా ఉండటం కూటమి నాయకత్వానికి సవాలుగా మారినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. నామినేషన్లు దాఖలు చేసిన రెబల్ అభ్యర్థులను బుజ్జగించేందుకు నేతలు రంగంలోకి దిగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది.

**గతంలో పట్టించుకోలేదు.. ఇప్పుడెందుకు బుజ్జగింపులు?**

అభ్యర్థుల ఎంపిక సమయంలో తమ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని భావిస్తున్న కొందరు నాయకులు, (తరువాయి 8వ పేజీలో)

# జీవీఎంసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**నవంబర్ 1న పోలింగ్.. 3న ఓట్ల లెక్కింపు**

**1,216 కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు**

**అధికారులకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. నవంబర్ (తరువాయి 8వ పేజీలో)

# కూటమి అభ్యర్థుల విజయానికి ఐక్యంగా కృషి చేయాలి

**ఎంపీ శ్రీభరత్ పిలుపు**

**కమ్మ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థులకు మద్దతు**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

నగరంలోని కాకతీయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కమ్మ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశంలో విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ పాల్గొని ప్రసంగించారు. జీవీఎంసీ ఎన్నికల్లో 52వ వార్డు కూటమి అభ్యర్థి (తరువాయి 8వ పేజీలో)

# హోం మంత్రి వంగలపూడి అనితను కలిసిన కూటమి మేయర్ అభ్యర్థి శ్రావణి

**విశాఖ కూటమి మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణికి హోం మంత్రి అనిత అభినందనలు**

**రికార్డు మెజారిటీతో ముక్కా శ్రావణిని గెలిపించాలి - హోం మంత్రి వంగలపూడి అనిత**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

విశాఖపట్నం జీవీఎంసీ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ క్యాంపు కార్యాలయంలో హోం మంత్రి అనితతో ముక్కా శ్రావణి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అనిత శ్రావణిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ భేటీలో పలు అంశాలపై ఇరువురు చర్చించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎన్డీఏ కూటమికి ఎన్నికల్లో అఖండ విజయం (తరువాయి 8వ పేజీలో)



# విశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

**వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి**

విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

విశాఖ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, జీవీఎంసీ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నగరంలోని సెంట్రల్ పార్క్, వైఎస్సార్ పార్కుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకింగ్‌కు వచ్చిన ప్రజలను, వాకర్స్‌ను కలిసి వారి (తరువాయి 8వ పేజీలో)

# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా

**అధికారులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ పేషీ హెచ్చరిక**




విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ పేరు, గుర్తింపుతో గుర్తుతెలియని వ్యక్తి నకిలీ వాట్సాప్ ఖాతాను సృష్టించి, పలువురికి సందేశాలు పంపిస్తూ డబ్బులు కోరుతున్నట్లు కలెక్టర్ పేషీ దృష్టికి వచ్చింది. ఈ నేప థ్యంలో జిల్లా అధికారులు, ప్రభు త్వ ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా ప్రజలు (తరువాయి 8వ పేజీలో)

# జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీలను, అభ్యర్థులను నిలదీయండి

**నగర సమస్యలను గాలికి వదిలేసిన పాలకులు**

**ఈనెల 26న ప్రజా ర్యాలీ, బహిరంగ సభ**

**ప్రచార కరపత్రం విడుదల చేసిన ప్రజాసంఘాలు**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

నగర సమస్యలను పాలకులు గాలికి వదిలేసి దగా చేస్తున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మి ధ్వజమెత్తారు. నగరంలోని ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర సమస్యలపై చర్చ జరగకుండా ఎవరేం చేస్తారో వెల్లడించకుండా హడావిడిగాఎన్నికలుజరుగుతున్నాయని దుయ్యబట్టారు. జీవీఎంసీ ఎన్నికలను నేపథ్యంలో పార్టీలనూ, అభ్యర్థులనూ నిలదీయాలని నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ (తరువాయి 8వ పేజీలో)

# యువకుడు అనుమానాస్పద మృతి..

**లారీ టైరు ఎక్కడంతోనేనా?**

**మధురవాడ వైపు జాతీయ రహదారి పక్కన మృతదేహం గుర్తింపు**

**పోస్టుమార్టం, ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదికల ఆధారంగా పోలీసుల దర్యాప్తు**



విశాఖ క్రైమ్, అక్టోబర్ 23 ప్రభాతవార్త

విశాఖ వ్యాలీ స్కూల్-జూ పార్క్ రోడ్డు సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మధురవాడ వైపు వెళ్లే మార్గంలో నీలం రంగు ప్లాస్టిక్ గోనె సంచిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి చేతులు, కాళ్లపై గ్రీజు, (తరువాయి 8వ పేజీలో)

# నర్సీపట్నంలో ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి

**జనసంద్రంగా మారిన 22, 23, 24 వార్డులు..**

**వార్డుల్లో ఇంటింటి పర్యటనకు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం**

**"చెప్పామంటే చేస్తాము".. అభివృద్ధి చేసే నాయకులనే ఎన్నుకోవాలి: రాజ్యసభ సభ్యులు విజయ్**

**అభివృద్ధి ఆగిపోకూడదంటే.. రెండు ఓట్లు 'సైకిల్'కే వేయండి: చైర్‌పర్సన్ అభ్యర్థి పద్మావతి**

నర్సీపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

నర్సీపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి ప్రచారంలో దూసుకుపోతున్నారు అలుపెరగకుండా ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు అన్ని వార్డులలో కలయ తిరుగుతున్నారు అందులో భాగంగా శుక్రవారం 22, 23, 24 వార్డులలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రచారంలో మహిళలు, యువత, సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని పద్మావతికి అండగా నిలిచారు. పర్యటన సాగిన వార్డులన్నీ జనసంద్రంగా మారాయి. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఇప్పటికే జరిగిన అభివృద్ధి పనుల వివరాలను పద్మావతి ప్రజలకు వివరించారు. 22వ (తరువాయి 8వ పేజీలో)





వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి శ్రీమతి వరుదు కళ్యాణి ని కలిసి తమ మద్దతు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపిన ఏక్యూజే గ్రూప్ ఫరూక్, ఆడిటర్ జి.వి. - ప్రభాతవార్త - విశాఖపట్నం

# భాషలను వదిలేస్తే నాగరికత సగం వదిలేసినట్టే

**అటవి దాటి రాని భాష అద్భుతమైనది**

**దానిని కాపాడుకొని పరిశోధనలతో మరింత సుసంపన్నం చేయాలి**

**సాహితీవేత్త జొన్నవిత్తుల**



విశాఖపట్నం, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

భారతీయ భాషలన్నింటిలోనూ మనదైన సంస్కృతి సాంప్రదాయం శక్తి ఉన్నాయని భాషలను వదిలేస్తే సగం (తరువాయి 8వ పేజీలో)

## నర్సీపట్నంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

(7వ పేజీ తరువాయి)

7వ వార్డు టీడీపీ అభ్యర్థి కుడకల లీలావతి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో మొత్తం ?82 లక్షల విలువైన అభివృద్ధి పనులు జరగ్గా, 8వ వార్డు జనసేన అభ్యర్థి సురకాసుల గోపి పరిధిలో రూ.48 లక్షల పనులు చేపట్టారు. అలాగే 9వ వార్డు టీడీపీ అభ్యర్థి గొలుసు సుమజ ఆధ్వర్యంలో రూ.37 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగాయని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పద్మావతి గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ విజయ్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు మూణ్నెళ్లుగా నర్సీపట్నంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని, అయ్యన్నపాత్రుడు గారు రెండేళ్లలో రూ.267.70 కోట్ల నిధులు తీసుకువచ్చారని, వాటిని ఎక్కడ, ఎలా సద్వినియోగం చేయాలో ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని ఆమె తెలిపారు.

గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన పద్మావతి గారు, ఆ ప్రభుత్వ హయాంలో రూపాయి పని కూడా జరగలేదని మండిపడ్డారు. గతంలో రూ.75 లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని సైతం గాలికి వదిలేశారని, ఇప్పుడు దానికి మెరుగులు దిద్ది 500 మంది సామర్థ్యంతో పేదవారి వివాహాది శుభకార్యాల కోసం అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం 10 పడకలు మాత్రమే ఉండగా, దాన్ని 150 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని గుర్తుచేశారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలు తమ కష్టాలు తీర్చే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. నర్సీపట్నాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రాబోయే ఎన్నికల్లో 7, 9 వార్డులలో సైకిల్ గుర్తుకు, 8వ వార్డులో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళా నాయకత్వానికి కూటమి ప్రాధాన్యత ఇస్తోంది

(7వ పేజీ తరువాయి)

నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా, పారదర్శకంగా పూర్తికావాలంటే కార్పొరేట ర్లదే కీలకభూమికని ఎంపీ శ్రీభరత్ అన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతోపాటు, మేయర్ స్థాయిలో ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనులు సకాలంలో జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు..

మహిళా నాయకత్వానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్న ఆయన, డాక్టర్ ముక్కా శ్రావణి పనితీరును ప్రశంసించారు. 2021లో లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఆమె, క్రమశిక్షణతో, మంచి వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవలందించారని తెలిపారు. ఆమె పనితీరును గుర్తించే మేయర్ గా పోటీచేసేందుకు పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు..

జనసేన అభ్యర్థి భీశెట్టి వసంతలక్ష్మి జీకే ఫౌండేషన్ ద్వారా ఎన్నో ఏళ్లుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎంపీ కొనియాడారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకులను ప్రోత్సహిస్తూ, అందరినీ భాగస్వాములుగా చేసుకొని విశాఖపట్నం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు...అందుకు ప్రజల సహకారం తప్పనిసరిగా వుండాలన్నారు...

ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి..

(7వ పేజీ తరువాయి)

ఆయిల్ మరకలు ఉండటంతో అతను లారీ క్లీనర్‌గా పనిచేస్తుండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తు న్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతుడి తలపై తీవ్ర గాయాలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే తల ఇరువైపులా, కుడి భుజంపై టైరు గుర్తులు ఉన్నట్లు ప్రాథమిక పరిశీలనలో వెల్లడైంది. రాత్రి సమయంలో దుమ్ము, ధూళి, దోమల నుంచి రక్షణ కోసం ప్లాస్టిక్ సంచిలో కప్పుకుని నిద్రిస్తున్న సమయంలో, తెల్లవారుజామున ఓ ట్రక్కు డ్రైవర్ వాహనాన్ని ముందుకు లేదా వెనక్కి కదిలించే క్రమంలో ప్రమాదవశాత్తు టైరు తలపైకి ఎక్కి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయమై, అధిక రక్తస్రావంతో మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

అయితే, మృతికి గల అసలు కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదు. గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ఇచ్చిన నివేదిక ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం పరీక్ష నివేదికతో పాటు ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఆర్ఎఫ్ఎస్ఎల్) నివేదికలను పరిశీలించిన అనంతరం తదుపరి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

## జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీలను, అభ్యర్థులను నిలదీయండి

(7వ పేజీ తరువాయి)

నేపథ్యంలో ఈ నెల 26న ,ఉదయం 10-30గం.లకు నగరంలోని దొండపర్తి డిఆర్ ఎం కార్యాలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ప్రజా ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మేయర్ అభ్యర్థులను ఆహ్వానిస్తున్నామని నగర సమస్యలపై వారి అజెండా బహిరంగంగా ప్రకటించాలని కోరతామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. బీచ్ సాక్స్ పేరుతో మద్యం అమ్మకాలు నిర్వహిస్తే ఒప్పుకోమన్నారు. ఆపరేషన్ లంగ్స్ పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేసారని, వారికి ప్రత్యామ్నయం కల్పిస్తున్న హామీ అమలు చేయలేదన్నారు. ఐఎఫ్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలో రోడ్లు, మంచినీరు, పారిశుధ్యం, అభివృద్ధి పనులు అంతంత మాత్రం గానే ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యాలన్నారు. ఇంటిపన్నులు, ఇతర పనుల భారాన్ని పెంచి ప్రజలతో మోపారన్నారు. కళ్యాణ మండపాలు, పార్కులు ప్రైవేటీకరించి ప్రజలపై పేదలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారన్నారు. నగరంలోని టిడ్కో రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. నగరంలోని పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు, నాలుగున్నర లక్షల నిధులు కేటాయింపు ఏదని ప్రశ్నించారు. డేటా సెంటర్లకు, టూరిస్ట్ ప్రాజెక్టులకు వందలాది ఎకరాల కేటాయింపు తగదన్నారు. 50శాతం నగర ప్రజలు మురికి వాడల్లో నివాసం ఉంటున్నారని, జీవీఎంసీ బడ్జెట్‌లో 40 శాతం నిధులు కేటాయించాలని చట్టాలు చెబుతున్న అమలు కావటంలేదని మండిపడ్డారు. ఆ నిధులతో పాటు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్నిధులు దారి మళ్ళుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షురాలు కె.బాలనాగమ్మ, మురికివాడల నివాసుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఈసర లక్ష్మి, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకటలక్ష్మి, డి . రోహిణి దేవి, ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి .లక్ష్మి, కె .రామారావు, నాగమణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా

(7వ పేజీ తరువాయి)

అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేషీ ఒక ప్రకటనలో హెచ్చరించింది. కలెక్టర్ పేరుతో డబ్బులు కోరుతూ వచ్చే అనుమానాస్పద వాట్సాప్ సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించ వద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు బదిలీ చేయవద్దని స్పష్టం చేసింది.ఈ విషయం లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేషీ కోరింది.

## విశాఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

(7వ పేజీ తరువాయి)

సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న భూ దోపిడీని అరికట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి మేయర్ పీఠంపై పార్టీ జెండా ఎగురవేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తనను మేయర్ అభ్యర్థిగా, పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపిస్తే సెంట్రల్ పార్క్‌లో వాకర్స్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. నగరంలోని ప్రతి పార్కులో ఆధునిక వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

### నాయకులు, అభ్యర్థుల పాల్గొనడం

ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ గొల్ల బాబురావు, పార్టీ నాయకులు పేర్ల విజయ్ చంద్ర, అల్లంపల్లి రాజబాబు, రవిరాజు, ముచ్వల సురేష్‌తో పాటు పలువురు కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు. 29వ వార్డు అభ్యర్థి పళ్ళా దుర్గారావు, 39వ వార్డు అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్, 43వ వార్డు అభ్యర్థి పెన్నిట్ల రేణుక రాజారెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.

## నర్సీపట్నంలో ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి

(7వ పేజీ తరువాయి)

వార్డు అభ్యర్థి అంకంరెడ్డి కార్తికేయ వార్డులో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అలాగే 23వ వార్డు టీడీపీ అభ్యర్థి గుడబండి ఆదిలక్ష్మి, 24వ వార్డు అభ్యర్థి బేతా దుర్గాదేవి వార్డుల్లో రూ.1.09 కోట్లతో సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగాయని ఆమె స్పష్టం చేశారు.

### చెప్పామంటే చేస్తాము: ఎంపీ విజయ్

ఈ సందర్భంగా రెండు చోట్ల నిర్వహించిన సభల్లో రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. "చెప్పామంటే చేస్తాము" అనే నినాదంతో తాము ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి చేసి, ప్రజల సమస్యలు తీర్చే నాయకులనే ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తమ కష్టాలు చెప్పుకుంటూ ఓట్లు అడిగే నాయకులను గెలిపిస్తే ప్రజా సమస్యలు ఎలా తీరుస్తారని ఆయన ప్రశ్నించారు. వేరే నాయకులను గెలిపిస్తే మూడేళ్ల తర్వాత అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, కానీ పద్మావతిని గెలిపిస్తే ఇప్పటినుంచే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు.

### అభివృద్ధిని అడ్డుకున్నారు: ఆదిలక్ష్మి

23వ వార్డు టీడీపీ అభ్యర్థి గుడబండి ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో తాను చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు పద్మావతి వార్డులో డ్రైనేజీ కోసం రూ.25 లక్షలు మంజూరు చేస్తే, అప్పటి అధికార పార్టీ నాయకులు ఆ పనులు జరగకుండా, నిధులు విడుదల కాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. కానీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు, అన్ని వార్డులను సమానంగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని కొనియాడారు.

### అభివృద్ధి ఆగిపోకూడదంటే సైకిల్‌కే ఓటెయ్యాలి: పద్మావతి

చైర్‌పర్సన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి మాట్లాడుతూ.. తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ విజయ్ నిధులతో నర్సీపట్నాన్ని 'స్వచ్ఛ నర్సీపట్నం'గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఇప్పటికే రూ.267.75 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు. తనను గెలిపిస్తే ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని, ఇతరులను గెలిపిస్తే అభివృద్ధి అక్కడితో ఆగిపోతుందని ప్రజలు గమనించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్, కౌన్సిలర్ అభ్యర్థులకు రెండు ఓట్లు 'సైకిల్' గుర్తుపైనే వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుల్లోని సీనియర్ నాయకులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

(7వ పేజీ తరువాయి)

1న పోలింగ్, నవంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం జీవీఎంసీ సమావేశ మందిరంలో కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్, సెక్టోరల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఫొటో ఓటరు స్లిప్పులను నిర్ణీత సమయంలో పంపిణీ చేయడంతోపాటు, కొత్త అనుబంధ ఓటర్ల జాబితా విడుదలైతే వాటిని కూడా అందజేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అభ్యర్థుల తుది జాబితా ప్రచురించిన వెంటనే బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఇతర ఎన్నికల ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఈ నెల 26, 27 తేదీల్లో రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే అధికారులు, సిబ్బందికి రవాణా, ఇతర సౌకర్యాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నోడల్, సెక్టోరల్, రూట్ అధికారులు సమన్వయంతో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, హెల్ప్‌డెస్క్‌లు, ధ్వని ప్రసార వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లు కేంద్రాలను సులభంగా గుర్తించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా నిర్దేశించాలని తెలిపారు. దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుల కోసం చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచాలని, ప్రతి జోన్‌లో ఒక ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటును పరిశీలించాలన్నారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, అవసరమైన చోట్ల వెబ్‌కాస్టింగ్, నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీసు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంపిణీ, స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల సిబ్బంది కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

### పోస్టల్ బ్యాలెట్‌పై ప్రత్యేక దృష్టి

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లందరికీ ఫారం-22 అందజేయాలని, ఈ నెల 26, 27 తేదీల్లో సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

### కౌంటింగ్‌కు 1,216 టేబుళ్లు

నవంబర్ 3న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కోసం 1,216 టేబుళ్లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి టేబుల్‌కు ఒక పర్యవేక్షకుడు, ముగ్గురు సహాయకులు ఉండేలా మొత్తం నలుగురు సిబ్బందితో కూడిన విధానాన్ని అమలు చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పారదర్శకంగా నిర్వహించి, లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో వివిధ జోన్ల నోడల్, సెక్టోరల్, రిటర్నింగ్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాక్‌థాన్‌లలో గీతం విద్యార్థుల ప్రతిభ

(7వ పేజీ తరువాయి)

నిఖిల్‌చేబోలు, సాకేత్ పోరురి మరియు వెంకట పదిమిలతో కూడిన విజేతల బృందం గర్భధారణ, ప్రసవానంతర పునరుద్ధరణ మరియు ప్రారంభ బాల్యంలో తల్లులకు మద్దతుగా రూపొందించబడిన ఎఐ ఆధారిత వేదిక "నర్చర్‌నెట"ను అభివృద్ధి చేసింది. ఆరోగ్య నిపుణుల సలహాలతో అభివృద్ధి చేయబడిన నర్చర్‌నెట్, 11కంటే ఎక్కువ భారతీయ భాషలలో ముందస్తు ఆరోగ్య ప్రమాద గుర్తింపు, మానసిక ఆరోగ్య మద్దతు మరియు శిశు సంరక్షణ మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌ను పోటీలు జరిగిన కేంద్రంలోనే ముఖ్యంగా మొదటి 24 గంటల హ్యాక్‌థాన్ సమయంలో అభివృద్ధి చేయడం విశేషం. గీతం విజేతల బృందం తాము రూపొందించిన "నర్చర్‌నెట"ను ఇప్పుడు స్టార్టప్‌గా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తోంది. భారతదేశం అంతటా మాతా శిశు సంరక్షణ మద్దతుకు మెరుగుపరచడానికి ఈ ప్లాట్‌ఫారమ్‌ను మరింత అభివృద్ధి చేయను న్నారు. మరో గీతం విద్యార్థి బృందం కొత్త ఢిల్లీలో ఇటీవల జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్-2026 సందర్భంగా నిర్వహించిన ఐటియు ఎఐ ఫర్ గుడ్ బిల్ ఎ-థాన్ 5.0 లో మడవ బహుమతిని గెలుచుకుంది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు సాత్విక్ పార్ల, అన్నీ క్రిస్టియన్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ సప్న కలిసి ప్రైవేట్ 5జి నెట్‌వర్క్‌లలో ట్రబుల్ షూటింగ్ ను ఆటోమేట్ చేయడానికి రూపొందిచిన కృత్రిమ మేధ (ఎఐ) శక్తితో కూడిన పరిష్కారం "టెలీఏజెంట"ను అభివృద్ధి చేశారు. ఈ సిస్టమ్ నెట్‌వర్క్ సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి సహకారం కోసం ఎఐ ఏజెంట్లనుఉపయోగిస్తుంది. ఇది నెట్‌వర్క్ విశ్వసనీయతను మెరుగుపరచడం లో మరియు మాన్యువల్ జోక్యాన్ని తగ్గించ డంలో సహాయపడుతుంది. భారతదేశం అంతటా పరిశ్రమలు మరియు అత్యవసర సేవల్లో 5జి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరింస్తున్నం దున సమర్థవంతమైన నెట్‌వర్క్ నిర్వహణ అవసరాన్ని గీతం విద్యార్థులు రూపొందించిన ఈ ఆవిష్కరణ పరిష్కరిస్తుంది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ మరియు స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ ఎస్.అరుణ్ కుమార్, గీతం సూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డైరక్టర్ డాక్టర్ కె.తిరుపతిరావు, సిఎసఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వి.ఎస్.రాజ్‌కుమార్, డాక్టర్ కె.నవీన్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. .

## ఖైదీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

(7వ పేజీ తరువాయి)

సందర్శించిన సన్యాసినా యుడు జైలులోని వివిధ బ్లాకులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖైదీల ఫిర్యాదుల పెట్టెను తెరిచి, అందులోని దరఖాస్తులు, సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ములాఖత్ ప్రాంతాన్ని సందర్శించి, ఖైదీలను కలుసుకునేందుకు వచ్చిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని విచారణాధీన, రిమాండ్ ఖైదీలకు ఉచిత న్యాయసహాయం అందించే విధానాన్ని వివరించారు. జైలులోని న్యాయసహాయ కేంద్రం (లీగల్ ఎయిడ్ క్లినిక్) పనితీరును సమీక్షించి, ఖైదీలకు అవసరమైన న్యాయసలహాలు అందించేం దుకు పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన ఆయన, అందుతున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలు చేశారు.

### మహిళలకు చట్టపరమైన హక్కులపై అవగాహన

అనంతరం పైనాపిల్ కాలనీలోని శక్తి సదన్‌ను సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న మహిళలు, బాధితులతో మాట్లాడారు. వారికి కల్పిస్తున్న వసతులు, అందుతున్న సేవలపై ఆరా తీశారు. మహిళలకు తమ చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయసహాయం, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. అదే ప్రాంతంలోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిది :గా పాల్గొని ప్రసంగించారు. సమాజం లో వరకట్న దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఉచిత న్యాయసేవలు, నాల్సా పథకాలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి ఉన్న అవకాశాలను వివరించారు. న్యాయ సహాయం అవసరమైన వారు ఉచిత న్యాయసేవల హెల్ప్‌లైన్ 15100ను సంప్రదించవచ్చని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదన్నదే న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, పేదలు, మహిళలు, ఖైదీలు, బాధితులు, అణగారిన వర్గాలకు అర్హత మేరకు ఉచిత న్యాయసహాయం అందుబాటులో ఉందని సన్యాసినాయుడు స్పష్టం చేశారు.

## హోం మంత్రి వంగలపూడి అనితను కలిసిన కూటమి మేయర్ అభ్యర్థి శ్రావణి

(7వ పేజీ తరువాయి)

ఖాయమని హోం మంత్రి అనిత ధీమా వ్యక్తం చేశారు.జీవీఎంసీ మేయర్ కూటమి అభ్యర్థి ముక్కా శ్రావణిని రికార్డు మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో సమష్టి కృషితో ముందుకు సాగుతూ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి అనిత పేర్కొన్నారు.

## కూటమి అభ్యర్థుల విజయానికి ఐక్యంగా కృషి చేయాలి

(7వ పేజీ తరువాయి)

జజ్జవరపు హేమ, 61వ వార్డు అభ్యర్థి తాతినేని సునీత,82 వార్డు అభ్యర్థి విశ్వనాధుల సుష్మా దినకర్, 100 వార్డు అభ్యర్థి నల్లూరి సూర్యనారాయణ, 85 వార్డు బిజెపి అభ్యర్థి గొర్రిపాటి సునీత తో పాటు ఇతర వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అభ్యర్థుల ఎంపికలో సమాజానికి వారు చేసిన సేవలు, నిబద్ధత, కష్టపడే తత్వానికి ప్రాధాన్యం ఇచ్చామని ఎంపీ తెలిపారు. పార్టీ కోసం, సమాజం కోసం ఎన్నో ఏళుగా పనిచేస్తున్న నాయకులకు అండగా నిలవాలని, నిజాయితీతో ప్రజాసేవ చేయాలనే సంకల్పం కలిగిన మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు.

నగర అభివృద్ధిలో మేయర్ పాత్ర కీలకమని, వేల కోట్ల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలయ్యేలా నాయకత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికలను తేలికగా తీసుకోకుండా ప్రతి ఒక్కరూ ప్రచారంలో చురుగ్గా పాల్గొని, అన్ని వార్డుల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి ఐక్యంగా కృషి చేయాలని ఎంపీ శ్రీభరత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, టీడీపీ నాయకులు చోడే పట్టాభిరామ్‌తో పాటు పలువురు నాయకులు, సామాజిక వర్గ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేయర్ పీఠంపై మహా సంగ్రామం!

(7వ పేజీ తరువాయి)

తరపున వరుదు కల్యాణి మేయర్ అభ్యర్థులుగా పోటీలో ఉండటంతో ఎన్నికల ప్రచారంపై ఆసక్తి నెలకొంది. ఇరు అభ్యర్థులు తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇతర స్థానిక సమస్యలు ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావనకు వస్తున్నాయి.

### గెలుపే లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు

జీవీఎంసీ పరిధిలోని వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు పెంచుకోవడంతోపాటు మేయర్ అభ్యర్థుల విజయానికి అవసరమైన రాజకీయ సమీకరణాలపై ఇరు పక్షాలు దృష్టి సారిస్తున్నాయి. వార్డులవారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మేయర్ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నాయకులు ప్రచారంలో సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

### విశాఖ ఓటర్ల తీర్పుపై ఆసక్తి

మేయర్ పీఠం కోసం సాగుతున్న పోరు కేవలం ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీగానే కాకుండా, నగరంలో రాజకీయ ఆధిపత్యానికి సంబంధించిన కీలక పోరుగా మారింది. ఎన్నికల ప్రచారంలో ఇరు పక్షాలు వినిపించే హామీలు, ప్రజా సమస్యలపై వెల్లడించే వైఖరి ఓటర్లను ఏ మేరకు ఆకట్టుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 1న జరిగే పోలింగ్, నవంబర్ 3న వెలువడే ఫలితాలు జీవీఎంసీ రాజకీయాల్లో తదుపరి దిశను నిర్దేశించనున్నాయి.

## కూటమిలో రెబల్స్ సెగ!

(7వ పేజీ తరువాయి)

ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో తమ మద్దతు కోరడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. టికెట్ల కేటాయింపు సమయంలో సంప్రదించని వారు, ఇప్పుడు రెబల్స్ అవసరం గుర్తించి బుజ్జగింపులకు దిగుతున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నా యి. తమ రాజకీయ భవిష్యత్తు, స్థానికంగా ఉన్న అనుచరుల అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకోవాలనే ధోరణిలో కొందరు ఉన్నట్లు తెలుస్తోంది.

### టీడీపీ-జనసేన మధ్య సమన్వయంపై చర్చ..

కూటమిలో తెలుగుదేశం, జనసేన మధ్య అభ్యర్థుల ఎంపిక, స్థానిక స్థాయి సమన్వయం అంశాలు చర్చకు వస్తున్నాయి. ఇరు పార్టీల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన సమయంలో కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థుల విషయంలో తలెత్తుతున్న అసంతృప్తి చర్చనీయాంశమవుతోంది. కూటమి నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని నాయకత్వం సూచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో సమన్వయం ఉందా అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

### దక్షిణం, పెందుర్తి, అనకాపల్లిలో వేడెక్కిన చర్చ..

విశాఖ దక్షిణ నియోజకవర్గంతో పాటు పెందుర్తి, అనకాపల్లి ప్రాంతాల్లో కూటమి అభ్యర్థుల ఎంపిక, రెబల్స్ వ్యవహారం, పార్టీల మధ్య సమన్వయంపై చర్చ ఎక్కువగా జరుగుతున్నట్లు స్థానిక రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో టికెట్లు ఆశించిన నేతల అసంతృప్తి, స్వతంత్రంగా పోటీ చేసే వారి నిర్ణయాలు, వారిని బుజ్జగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఎన్నికల రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### రెబల్స్ నిర్ణయాలపై ఉత్కంఠ

రెబల్ అభ్యర్థులను బుజ్జగించి ఉపసంహరణకు ఒప్పించడం ఒక ఎత్తయితే, వారు పోటీ నుంచి తప్పుకున్న తర్వాత పార్టీ అభ్యర్థులకు పూర్తిస్థాయిలో సహకరించేలా చూడటం మరో ఎత్తుగా మారింది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎవరు బరిలో కొనసాగుతారు, ఎవరు వెనక్కి తగ్గుతారు, అసంతృప్త నేతలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. కూటమి నాయకత్వం చేపట్టే చర్చలు, స్థానిక నేతల స్పందన, పార్టీల మధ్య సమన్వయం తదుపరి ఎన్నికల ప్రచారంపై ప్రభావం చూపే అంశాలుగా మారే అవకాశం వుంది.

## రాంబిల్లిలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ

**రాంబిల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీటీసీ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా పోలింగ్ అధికా రులు, సహాయ పోలింగ్ అధికారు లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. రిటర్నింగ్ అధికారి జి.వి. లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 78 మంది పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. గోకివాడ



ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు కె. ఉమామహేశ్వరరావు, కొత్తపట్నం జడ్పీహెచ్ పాఠశాల ఉపాధ్యాయులు వి. రమణబాబు, అప్పారాయుడు పాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు బి. రాజబాబు శిక్షకులుగా వ్యవహరించారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన విధులు, ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ ప్రక్రియ, ఓటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ అందించారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ దాట్ల వెంకటరమణ రాజుతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భాషలను వదిలేస్తే నాగరికత సగం వదిలేసినట్టే

(7వ పేజీ తరువాయి)

నాగరికతను వదిలేసినట్టేనని సాహితీవేత్త సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు అన్నారు. ముఖ్యంగా అడవి దాటి రాని గిరిజన భాషలు అమూల్యమైనవని ప్రాచీనమైన వీటన్నింటిని నిలుపుకొని పరిశోధనలతో సుసంపన్నం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజన భాషలు భారతీయ భాషలే అన అంశంపై ఆంధ్రవిశ్వవిద్యాలయం శక్తి ఫౌం డేషన్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ అసెంబ్లీ హాల్లో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర విశ్వవిద్యాల యం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి వేణు గోపాల్ రెడ్డి, విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం వి ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు. జొన్నవిత్తుల ప్రధానో ఉపన్యాసం చేస్తూ, మహోన్నతమైన సంస్కృతికి నాగరికతల తో కూడిన గిరిజన భాష నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, అందుకోసం గిరిజన మాండలికాలు, పదాలు, వైద్యానికి సంబంధించిన విషయాలపై పరిశోధనలు జం గాలని అన్నారు. వారి కథలు పాటలు సామెతలు చాలా ఉన్నతమైన వని, గిడుగు రామ్మూర్తి రాసిన సవరకథలు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటాయని చెప్పారు. తెలుగు భాషకే సరైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వాలకు ఇవ్వని సందర్భంలో గిరిజన భాషలను కాపాడుకోవడం కాస్త ఇబ్బందికరమైన విషయమని, అయిన ప్పటికీ ప్రజలు భాషల కోసం గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. పిల్లలకు తెలుగు అక్షరం నేర్పకపోతే ఎలాగని స్థానిక భాషల్లోనే ప్రాథమిక విద్య బోధించాలని అన్నారు. మన సంస్కృతి మన భాషలను మనకు కాకుండా చేసే ప్రభుత్వాలను మనం తిరస్కరించాలని పిలుపునిచ్చారు. మరో అతిథి పి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు కేంద్ర ప్రభు త్వం తీసుకువచ్చిన చట్టం ప్రకారం గిరిజన భాషల్లోనే విద్యాబోధన జరగాలని అన్నారు. 8వ తరగతి వరకు విద్యాబోధన స్థానిక భాషలోనే జరగాలని కేంద్రం స్పష్టం చేసిందని రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు జరపాలని కోరారు. గిరిజన ఉపాధ్యాయులే ప్రాథమిక విద్యను బోధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన భాషల్లోనే పుస్తకాల ప్రచురించాలని సూచించారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గిరిజన ప్రాంతాల్లో వినియోగం,పిసా చట్టం అమలు ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ, గిరిజన భాషా వికాసం కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం అల్లూరి జిల్లా యంత్రాంగంతో ఒప్పందానికి కుదుర్చుకున్నదని ,గిరిజన భాష, ఆరోగ్యం పై పరిశోధనలు చేస్తామని చెప్పారు. ప్రతి గిరిజన భాషకు లిపి అవసరమా లేదా అన్నదానిపై భాషావేత్తలు పరిశోధన చేయాలని, ఏఐ యుగంలో నాలుగైదు భాషలకు కలిపి ఒక లిపి ఉంటే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. గిరిజన భాషలకు ప్రజాదారణ కల్పించేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఆచార్య డి సంధ్య దీపిక స్వాగతం పలకగా ఆచార్య పివి లక్ష్మీనారాయణ అతిథులను పరిచయం చేశారు. గిరిజన విద్యార్థి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ

**అనకాపల్లి మండలంలో 26 స్థానాలకు 145 నామినేషన్ దాఖలు**



అనకాపల్లి, అక్టోబర్ 23,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ మూడో తేదీన జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు తమన నామినేషన్లను దాఖల చేశారు. ఈనెల 21 నుండి 23 తేదీ సాయంత్రం వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తి అయ్యింది. అనకాపల్లి మండలానికి సంబంధించి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం 26 స్థానాలకు 145 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో తెలుగుదేశం 31, వైయస్సార్సీపి 53, జనసేన 39, బిజెపి 6, ఇండిపెండెంట్ 16 మొత్తం 145 నామినేషన్లు స్వీకరించినట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి రామానందం తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అబ్జర్వడు రవీంద్ర ధామ

**జడ్పిటిసికి ఎన్నికల ఖర్చు 8 లక్షలు -ఎంపిటిసికి ఎన్నికల ఖర్చు 4 లక్షలు -ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి**

అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ఎన్నికల నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అబ్జర్వ్ రవీంద్ర ధామ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నామినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం జడ్పిటిసి అభ్యర్థి 8 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలని, ఎంపీటీసీ అభ్యర్థి 4 లక్షల మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. అన్ని మండలాల్లోని ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి రామానందం, ఎంపీడీవో ఆశ జ్యోతి లతో నామినేషన్ల పరిశీలనపై పలు సూచనలు చేశారు.

# ఎన్నికల నిర్వాహణపై అవగాహన కల్పించుకోవాలి

**పోలింగు సిబ్బంది శిక్షణా తరగతులను పరిశీలించిన ఆర్.డీ.వో కే.రామలక్ష్మి**







(నక్కపల్లి ప్రభాతవార్త)

త్వరలో జరుగనున్న మండల/జిల్లా ప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఒకరోజు శిక్షణా తరగతులను ఆర్.డీ.వో కే.వి.రామలక్ష్మి పరిశీలించారు. శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణపై రిసోర్స్ పర్సన్‌లు ఇస్తున్న తీరును ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణాతరగతులలో నేర్చుకున్న అంశాలపై ప్రశ్నలడిగి సమాధానాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలను అందించారు.పోలింగు సిబ్బందికి కేటాయించిన మండలాలకు ముందురోజు నిర్ణీత సమయానికే చేరుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రణాళికలను ముందురోజే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధియరీతో పాటు ఈ శిక్షణాతరగతులలోనే ప్రాక్టికల్ గా కూడా శిక్షణ పొందాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఖార్యక్రమంలో రిటర్నింగు అధికారి వర్ధన్, మండల అభివృద్ధి అధికారి చలపతిరావు, మండల తహశీల్ధార్ చిన్ని కృష్ణ, ఏ.వో. డి.సీతారామరాజు, మండల వీద్యాశాఖాధికారులు కే.నరేష్, ఆర్.నాగన్నదొర, డి.సి.ఈ.బీ కార్యదర్శి, నోడల్ హెచ్.ఎం. వేమగిరి నూకరాజు వ్యవహరించారు. ఈ మేరకు శిక్షణాతరగతులకు రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు ఎన్వి ఎస్.ఆచార్యులు, లక్ష్మునాయుడు, జి.లచ్చుబాబులను ఆమె అభినందించారు.

# వైసిపి నుంచి జనసేనలోకి భారీగా సాగుతున్న వలసలు



అనకాపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జీవీఎంసీ 112 వార్డు ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీకి నిలిచిన ఆళ్ల వైష్ణవి ప్రచారం ముమ్మరం చేశారు. అనకాపల్లి స్థానక విజయరామ రాజుపేట ఏఎంసీ కాలనీ నందు నిర్వహించిన కార్యక్రమంలో విజయ రామరాజుపేట కూటమి నాయకులు, కార్యకర్తలు 112వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ ఆళ్ల రామచంద్రరావు సమక్షంలో వైసిపి కార్యకర్తలు 26 మంది జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. నూక అప్పారావు, జంబో, శివ, శశి, సాయి, జాజుల శ్రీను, జాజుల అభి, జాజుల చిన్న, జాజుల రాజు, పికిల్ ఖాళీ, జాజుల ఆంద్రీ, జాజుల మారుతి, కన్నెపల్లి చిన్న, జాజుల ఏసబ్ రాజు, పికిల్ ప్రభుదాస్, కావేటి రాజు, కావేటి ప్రసాద్, బండి శాంతి, బండి చిన్నమ్మలు, బండి నూక రత్నం, బండి యేసు రత్నం, బండి కుమారి, బండి పద్మ, బ్రతి, బండి శశి కుమార్, చిన్న శ్రీకరణ్ పార్టీలో చేరారు. విజయరామరాజుపేట కూటమి నాయకులు, జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీ కూటమి అభ్యర్థిగా ఇత్తంశెట్టి శ్రీలక్ష్మి నామినేషన్ దాఖలు?

ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త



ఎంపీపీ కూటమి అభ్యర్థిగా ఇత్తంశెట్టి నాగ వెంకట శ్రీలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు.టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు సతీమణి శ్రీలక్ష్మి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు విజయబాబు తదితర నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమెకు మద్దతుగా కూటమి నేతలు, కార్యకర్తలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నక్కపల్లిలో కూటమి శ్రేణుల భారీ బైక్ ర్యాలీ

**ఎంపీపీ అభ్యర్థి కొప్పిశెట్టి హేమలత నామినేషన్.! హాజరైన హోం మంత్రి అనిత..**









(నక్కపల్లి, ప్రభాతవార్త)

అక్టోబర్ 23: నక్కపల్లి మండల ఎంపీపీ అభ్యర్థి కొప్పిశెట్టి హేమలత నామినేషన్ కార్యక్రమం కార్యకర్తల నడుమ అట్టహాసంగాలో సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని హేమలతకు మద్దతు తెలిపారు. నక్కపల్లి మండలం దేవవరం నుంచి నక్కపల్లి ఎంపీడీఓ కార్యాలయం వరకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు ముందుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. హోం మంత్రి అనిత ర్యాలీలో పాల్గొనడంతో కూటమి శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ర్యాలీ పొడవునా కార్యకర్తల నినాదాలతో నక్కపల్లి ప్రాంతం సందడిగా మారింది. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన నామినేషన్ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సమిష్టి భాగస్వామ్యంతో నక్కపల్లిలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా టాపు లేని జీపి పై అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జాతీయ రహదారి ఆనుకుని ఉన్న గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. ఆమెతోపాటు ఎంపిటిసి అభ్యర్థులు గిడుతూరి సరోజినీతో పాటు జనసేన టిడిపి అభ్యర్థులు ర్యాలీలో పాల్గొనగా నామినేషన్ కార్యాలయం వరకు వచ్చారు. అనంతరం టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆశీస్సులతో హేమలత తన నామినేషన్ వేసేందుకు వెళుతుండగా ముందుగా మండల పరిషత్ ద్వారా బంధానికి వంగి నమస్కరించి హాల్లో అడుగు పెట్టారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ తదితరులు ఎన్నికల అధికారి వర్ధన్‌కు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, కూటమి నాయకులు ఇందుకూరి రవిరాజు, కొప్పిశెట్టి బుజ్జి, కురుందాసు నూకరాజు, మెరుగు నాగేశ్వరరావు, గోసల చిన్న తాతారావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, మనిషా బేగం, కొప్పిశెట్టి కొండబాబు, కుంచే మధు, అయినంపూడి అప్పలరాజు, గుణగాల రామకృష్ణ, జడ్పిటిసి అభ్యర్థి గంట్యాడ రమేష్, పల్లా రాంబాబు తదితరులు ఉన్నారు.

# అనకాపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ అభ్యర్థిగా దమయంతి నామినేషన్ దాఖలు



ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో రాంబిల్లి, యలమంచిలి జెడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి సుందరపు వెంకట సతీష్ కుమార్ సతీమణి దమయంతి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దమయంతి జెడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, సుందరపు సత్యనారాయణ పాల్గొన్నారు.

# జడ్పిటిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఎలమంచిలి జనసేన అభ్యర్థి రమేష్ నాయుడు



ఎలమంచిలి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎలమంచిలి జడ్పిటిసి అభ్యర్థిగా ఊటకూటి రమేష్ నాయుడు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.

# కోటవురట్ల టీడీపీ జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన పురం నాగవేణి



నర్సీపట్నం/ కోటవురట్ల, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల టిడిపి జెడ్పిటిసి అభ్యర్థిగా పురం నాగవేణి శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆమెతోపాటు టిడిపి నాయకులు జానకి శ్రీను, గొట్టివాడ బాబ్జి తదితరులు ఉన్నారు.

# ముగిసిన నామినేషన్ల గడువు

**103 నామినేషన్లు నమోదు**



గొలుగొండ అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఎంపీటీసీ నామినేషన్ నమోదు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది అని మండల ఎన్నికల అధికారి సిహెచ్ గణేష్ తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో 103 నామినేషన్లు నమోదయ్యాయని అన్నారు. మూడు రోజులకు గాను 103 నామినేషన్ వీటిలో మొదటి రోజు 19, రెండవ రోజు 42, 3వ రోజు 42 నమోదు కాగా టిడిపి నుంచి 51, వైసీపీ నుంచి 42, జనసేన నుండి 5, బిజెపి నుండి 4, సిపిఎం ఒకటి 7 1835 నామినేషన్లు సమర్పించారని అన్నారు. మూడవ రోజు



నామినేషన్‌లో అధికార ప్రతిపక్ష పార్టీలు నామినేషన్ వేసేందుకు భారీగా తరలివచ్చారు. భారీగా అభ్యర్థులు నామినేషన్ కేంద్రానికి తరలిరావడం నామినేషన్లు నమోదు చేసిన అభ్యర్థులే అదనపు నామినేషన్లు కూడా నమోదు చేశారు. బిజెపి నుండి గొలుగొండ, గుండుపాల నుండి అభ్యర్థులు నామినేషన్ వేశారు. జనసేన నుండి లింగంపేట సెగ్మెంట్‌కు నామినేషన్ వేశారు. మూడో రోజు నామినేషన్లు ఇంత ప్రశాంతంగా ముగిశాయి. ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు పర్యవేక్షిస్తూ ఎస్ఐలు రామారావు, రిషికేశ్వరరావు, సిబ్బంది ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు.

# మాకవరపాలెం 16 ఎంపీటీసీ స్థానాలకు 110 నామినేషన్లు

మాకవరపాలెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో 16ఎంపీటీసీ సెగ్మెంట్లకు గాను 110నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారి అప్పారావు నాయుడు తెలిపారు. ఈమేరకు గురువారం మూడవరోజు నామినేషన్ల చివర ఘట్టం ముగిసేసరికి 110 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. మాకవరపాలెం మండలంలో 16 ఎంపీటీసీ సెగ్మెంట్లకు గాను తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, బిజెపి, జనసేన, కాంగ్రెస్, పార్టీల మద్దతుతో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి 52, వైఎస్ఆర్సీపీ పార్టీ నుంచి 45, జనసేన పార్టీ నుంచి 6, భారతీయ జనతాపార్టీ నుంచి 5, కాంగ్రెస్ పార్టీ నుంచి 2, చొప్పున అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మూడు రోజులపాటు అట్టహాసంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. రాజకీయ పార్టీల ఆదేశాలతో ఆయా పార్టీకి చెందిన ఎంపీటీసీ బరిలో ఉన్న అభ్యర్థులు ముందస్తు ప్రణాళికలో భాగంగా అదనంగా నామినేషన్లు దాఖలు చేయడంతో వాటి సంఖ్య 110కి చేరినట్లు తెలుస్తుంది. మూడవరోజు వజ్రగడ వైసీపీ పార్టీ నుంచి కాళ్ల వెంకటగౌరీ లక్ష్మి, పైడిపాల వైసిపి సిగ్మెంట్ నుంచి రుత్తల యర్రాపాత్రుడు, తామరం టిడిపి ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి గంట్రెడ్డి లక్ష్మి గురువారం నామినేషన్ వేసిన వారిలో ఉన్నారు. మూడు రోజుల నామినేషన్ ప్రక్రియలకు భారీ స్థాయిలో ఆయా పార్టీల కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి రావడంతో మండల పరిషత్ కార్యాలయ సముదాయం సందడిగా మారింది. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై పి.దామోదర్ నాయుడు సిబ్బందిని నియమించి అప్రమత్తం చేశారు. నామినేషన్ చివరి రోజు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ సంఘటన స్థలాన్ని వచ్చి పరిస్థితిని సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి అప్పారావు నాయుడు, సహాయక రిటర్నింగ్ అధికారులుగా తహసీల్దార్ కాకర నూకరాజు, ఎంపీడీవో చాయి సుధా వ్యవహరించారు.

# ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ



గొలుగొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం మండల పరిషత్‌లో నిర్వహించారు. ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాస రావు, తహశీల్దార్ వి.శ్రీనివాసరావు సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉపాధ్యాయులకు ప్రిసైడింగ్ అధికారులు పిఓ, సహాయ ప్రిసైడింగ్ అధికారులు హోదాల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం రెండు సెషన్లుగా ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలు, పోలింగ్ రోజున పాటించాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణ, ఎన్నికల సామగ్రి వినియోగం, ఎన్నికల విధుల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు అధికారులు, సిబ్బందికి సమగ్రంగా శిక్షణ అందించారు. రిటర్నింగ్ అధికారి ఆర్వో గణేష్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నియమావళికి అనుసరించాలని సూచించారు.

# ఎస్.రాయవరం మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ నామినేషన్లు

ఎస్.రాయవరం, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలంలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్లు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల గడువు శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు 49 నామినేషన్లు దాఖలేనట్లు ఎన్నికల అధికారి మనోరమ తెలిపారు. వీటిలో వైయస్సార్ పార్టీ 25, టీడీపీ 19, జనసేన 3 ఇండిపెండెంట్ 02, మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీ స్థానాలకు గాను మొత్తం 101 నామినేషన్లు వచ్చాయి.

**పార్టీల వారీగా దాఖలైన ఎంపీటీసీ నామినేషన్లు**

టిడిపి పార్టీ 43, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 46, జనసేన పార్టీ 10, ఇండిపెండెంట్ 02 మొత్తం 101 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు కావడంతో భారీ ఎత్తున అభ్యర్థులు, నాయకులు రావడంతో మండల పరిషత్ కార్యాలయం కిటకిటలాడింది.

# బుచ్చయ్యపేట జడ్పీటీసీ బరిలో జనసేన వీర మహిళ

**కూటమి నేతలతో కలిసి గొలగాని రజనీ నామినేషన్**

బుచ్చయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాత వార్త



బుచ్చయ్యపేట జడ్పీటీసీ అభ్యర్థినిగా జనసేన పార్టీకి చెందిన గొలగాని రజనీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కూటమి నాయకులతో కలిసి అనకాపల్లి జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారి సత్యనారాయణకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. జనసేన పార్టీలో వీర మహిళగా పనిచేస్తున్న రజనీ జడ్పీటీసీ అభ్యర్థినిగా బరిలో నిలిచారు.




# కూటమి పార్టీల మధ్య జడ్పిటిసి ఎంపిటిసి పదవులకు కొలిక్కురాని సీట్లు పంచాయితీ

**జడ్పిటిసి పదవులకు అనూహ్య సంఖ్యలో నామినేషన్లు -అభ్యర్థిత్వాల ఖరారులో వైసీపీ ముందడుగు**



అనకాపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని అత్యధిక జడ్పిటిసి స్థానాల విషయంలో కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో సంబంధిత స్థానాల్లో శుక్రవారం అనూహ్య సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రతిపక్ష వైయస్ఆర్సీపీ మాత్రం అభ్యర్థిత్వాల ఖరారులో బాగా ముందంజలో ఉంది. జిల్లాలోని ఒక జడ్పిటిసి స్థానంలో తెలుగుదేశం పార్టీ నేతను బిజెపి పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయించేందుకు ఇరు పార్టీల మధ్య అంగీకారం కుదరడం విశేషం. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం గంగా భవాని తెలుగుదేశం పార్టీ నుండి జడ్పిటిసి గా నామినేషన్ దాఖలు చేయగా, జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోదరుడు సతీష్ కుమార్ సతీమణి ఎలమంచిలితో పాటు, రాంబిల్లి స్థానానికి కూడా జడ్పిటిసి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులతో ఇక్కడ జిల్లా పరిషత్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. విషయం తెలుసుకున్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఇక్కడి జడ్పీ కార్యాలయానికి వచ్చి తమ కుటుంబీకులచే నామినేషన్ వేయించారు. కసింకోట జడ్పీటీసీ పదవికి కూటమి పార్టీ తరపున బిజెపి నేత పొన్నగంటి అప్పారావు నామినేషన్ దాఖలు చేశారు. అచ్యుతాపురం జడ్పిటిసి పదవి బిజెపికి కేటాయించినట్లు వార్తలు వెలువడ్డాయి. అలాగే మునగపాక జడ్పిటిసి తెలుగుదేశం పార్టీకి కేటాయించినట్లు తొలిత భావించగా మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ సతీమణి సంబంధిత పదవికి నామినేషన్ వేశారు. అయితే ఎమ్మెల్యే సుందరపు ఎలమంచిలి నియోజకవర్గంలో జడ్పిటిసి ఎంపిటిసి పదవులకు కూటమి పార్టీల మధ్య పొత్తు కొలిక్కి రానందున తమ పార్టీ నేతలకు నామినేషన్‌లు వేయాలని ఆదేశించినట్టు తెలిసింది. దీంతో అచ్యుతాపురం జడ్పీటీసీ పదవికి జనసేన పార్టీ నుండి జనపరెడ్డి శ్రీనివాసరావు సతీమణి, మునగపాక జడ్పిటిసి పదవికి జనసేన పార్టీ నుంచి మాజీ ఎంపీటీసీ పరశురాం సతీమణి, ఆడారి గణేష్ సతీమణితోపాటు మరికొందరు నేతల సతీమణులు సైతం నామినేషన్లు వేశారు. చోడవరం జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ టికెట్ మాజీ జెడ్పిటిసి కనిశెట్టి మత్సరాజుకు ఖరారు చేయగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అయితే సంబంధిత నేత మత్స్యరాజు బిజెపి తరపున శుక్రవారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేయడం విశేషం. ఇదే స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అంబెరపురం గ్రామానికి చెందిన వేగి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. చీడికాడ జడ్పిటిసి పదవికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ సతీమణి సత్యవతి నామినేషన్ దాఖలు చేశారు. మాడుగుల జడ్పిటిసి పదవికి టిడిపి అభ్యర్థిగా ఉప్పల లక్ష్మీనారాయణ, వైసిపి అభ్యర్థిగా పోతల లక్ష్మి రమణమ్మ, బుచ్చియ్యపేట జడ్పిటిసి పదవికి జనసేన అభ్యర్థిగా తుమ్మపాల రమేష్, పరవాడ జడ్పిటిసిగా దేశం పార్టీ నుండి రొంగలి సునీత నామినేషన్ దాఖలు చేశారు.



# లోపూడి ఎంపీటీసీ బరిలో స్వతంత్ర అభ్యర్థి మీసాల దేవి

బుచ్చయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం లోపూడి ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మీసాల దేవి మోహన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. సంబంధిత రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

# టీడీపీకి భారీ షాక్

**దార్లపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ టీడీపీ పార్టీ వీడి, వైఎస్సార్సీపీలోకి సుమారు 20 కుటుంబాలు చేరిక**



ఎస్.రాయవరం, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ నుంచి సుమారు 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిన వారిలో దార్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ మర్లపల్లి సుభాషిణి, పోలిశెట్టి ఈశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు, వార్డు మెంబర్ మైనం సంతోష్ కుమార్, పోలిశెట్టి శివ, గంట్రెడ్డి సత్యనారాయణ, కసిరెడ్డి గోవింద్, ఆకారపు వెంకటరమణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయ కర్త కంబాల జోగులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు ఎస్.ఏ.ఎన్. మధు వర్మ, సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కంచిమూతి శ్రీనివాస రావు, అద్దేపల్లి నూకనాయుడు, మాజీ జడ్పీటీసీ నీలంధ్రావు, సింహాద్రి, తదితరులు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపుకి ఈ చేరికలు విజయాన్ని చేకూరుస్తాయని నాయకులు కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. ఉపమాక గ్రామానికి చెందిన గోకులపాటి భీష్మా, గోకులపాటి శ్రీనివాస్, గోకులపాటి లోవరాజు, బయ్యవరపు సతీష్, తలుప్రోలు దిలీప్, గోకులపాటి తాతయ్యలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. నక్కపల్లిలోని హోంమంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి అనిత వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, శ్రీను,తోలేటి శ్రీను తదితరులు ఉన్నారు.

**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో**

# వడ్డాది ఎంపీటీసీగా దొండా రాంబాబు నామినేషన్

బుచ్చయ్యపేట, అక్టోబర్ 23, ప్రభాత వార్త



బుచ్చయ్యపేట మండలం వడ్డాది ఎంపీటీసీ అభ్యర్థిగా వైసీపీ నేత దొండ రాంబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుచ్చయ్యపేట ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఆర్వో గోపాలరాజుకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. గతంలో జడ్పీటీసీగా పనిచేసిన సమయంలో అధికారం లేకపోయినా రెండున్నరేళ్లలో సుమారు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 61వార్డులో

# వైసీపీ ఎన్నికల ప్రచారం

**ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించండి..**

**వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు**



విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం 61వార్డులో శుక్రవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన భారీ ప్రచార ర్యాలీ వార్డు పరిధిలోనిరామన్నకోలని,అంబేద్కర్ కోలని, వాంబేకోలని, వుడాకోలని, కళింగ నగర్, రామ్ సాయి పార్లర్ వరకు కొనసాగింది. ఈ ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ మేయర్ అభ్యర్థిని వరుదు కళ్యాణిని 61వార్డు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని మెట్ట దమయంతిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అత్యంత కోలాహలంగా జరిగిన ఎన్నికల ప్రచారానికి ముందుగా శ్రీ పైడి తల్లమ్మ అమ్మవారి ఆలయంకు వెళ్లి అభ్యర్థులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 61వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాష్ ఆయిల్ అక్రమ రవాణా ఇద్దరి అరెస్ట్

**3.234 కిలోల లిక్విడ్ గంజాయి స్వాధీనం**

**రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,500 నగదు సీజ్**

పాయకరావుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



పట్టణ శివారులో నిషేధిత మాదకద్రవ్యమైన లిక్విడ్ గంజాయి (హాష్ ఆయిల్) అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు పట్టుకున్నారు.తాండవ షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా బీటీ రోడ్డుపై శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో పాయకరావుపేట ఎస్ఐ జె.పురుషోత్తం సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పదంగా వెళ్తున్న పప్పుల త్రిమూర్తి (20), కాకూరు సుశాంత్ అలియాస్ శ్రీనివాస్ (20)లను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా మూడు ప్యాకెట్లలో మొత్తం 3.234 కిలోల లిక్విడ్ గంజాయి (హాష్ ఆయిల్) ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు.అదనంగా రెండు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, రూ.1,500 నగదును సీజ్ చేశారు.విచారణలో పప్పుల వెంకటేష్ అనే వ్యక్తి తమకు లిక్విడ్ గంజాయిని ఇచ్చి రాజమండ్రికి తరలించాలని సూచించాడని,ఇందుకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఇస్తానని చెప్పినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం ప్రక్రియ నిర్వహించి, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 105(1) ప్రకారం వీడియో చిత్రీకరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జె. పురుషోత్తం తెలిపారు.

## టిడిపి జెడ్పిటిసి అభ్యర్థిగా గోరా చంద్రశేఖర్ నామినేషన్

గొలుగొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త



గొలుగొండ మండలం టిడిపి జడ్పిటిసి అభ్యర్థిగా గోరా చంద్ర శేఖర్ శుక్రవారం జిల్లా పరిషత్ లో నామినేషన్ సమర్పించారు. కూటమి అభ్యర్థిగా ఎంపిక చేయడంతో మండల నాయకులతో కలిసి నామినేషన్ కి తరలి వెళ్లారు. జిల్లా పరిషత్ లో తమ నామినేషన్ పాత్రలను అనకాపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మండల నాయకులు భారీగా తరలి జిల్లా పరిషత్ లో నామినేషన్ పత్రాలను సమర్పించారు. కూటమి పాలన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు ఆదరించాలని రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అభివృద్ధి జరిగేందుకు ప్రజలు తమ సహకారాన్ని అందించాలని జడ్పిటిసి అభ్యర్థి కోరా చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో నల్లబెల్లి స్వామి, రాజబాబు, మాజీ సర్పంచులు గెడ్డం ఆనంద్, కర్రినాయుడు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంతో అనేక ఆరోగ్య రుగ్మతలు

**జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ కార్యక్రమ గోడ పత్రికను విడుదల చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశరరావు**

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



అయోడిన్ మన శరీర ఎదుగుదలకు, ముఖ్యంగా పిల్లల శారీరక,మానసిక అభివృద్ధికి ఎంతో అవసరమైన పోషక పదార్థమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వర రావు అన్నారు.జిల్లా ప్రోగ్రాం అధికారులతో కలిసి జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ కార్యక్రమ గోడపత్రిక, బ్యానర్లను శుక్రవారం తన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 21 నుంచి 28వ తేదీ వరకు ప్రజల్లో అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియచేసారు. శరీరంలో అయోడిన్ లోపం ఏర్పడితే గాయిటర్ (గొంతు వాపు), పిల్లల్లో ఎదుగుదల లోపాలు, మానసిక వికాసానికి సంబంధించిన సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్స్ ), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్సీ )ల ఆరోగ్య సిబ్బంది ప్రజలకు, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులకు అయోడిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. మీరు తినే ఆహారంలో అయోడిన్ లోపం ఉన్నట్లు అయితే - గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, మృత శిశుజననాల, నెలలు నిండకుండా ప్రసవం జన్మించిన పిల్లలలో పుట్టుకతో లోపాలు సంభవించవచ్చున్నారు మనం తినే ఆహారంలో అయోడిన్ లోపిస్తే పిల్లలలో మరగుజ్జుతనం, బుద్ధి మాంద్యం, చెవుడు, మూగ వంటి వైకల్యములు సంభవిస్తాయని వీటిని నివారించడానికి అయోడిన్ ఉప్పునేవిధిగావాడాలని,. అయోడిన్ లోపం వాళ్ళ థైరాయిడ్ గ్రంధి పెరిగి గొంతు వద్ద వాపు ఏర్పడుతుందని దీనినే " గాయిటర్ " అంటారన్నారు. అందుకే ఎప్పుడు మంచి అయోడిన్ గల ఉప్పునే వాడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బాగంగా జీ.వి.ఎం.సి. హైస్కూల్ మధురానగర్‌లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హారిక, మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది పాల్గొని పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఉమావతి, డి.పి.ఎం.ఒ-ఎన్.హెచ్.ఎం, బి.నాగేశ్వరరావు, డెమో, డాక్టర్ ఎన్.వి.సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డాక్టర్ బి.హారిక, ఆర్.బి.ఎస్.కె.జిల్లా సమన్వయకర్త, ఎం.సత్యవతి, డి.పి.హెచ్.ఎన్.ఒ,బి. నాగభూషణరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులను జివిఎంసి గెలిపించాలి

**ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్**

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సమర్థవంతమైన పాలన కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆక్సిజన్ టవర్స్‌లో కూటమి మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణి, 53వ వార్డు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉమ్మిడి సుజాత, 52వ వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి జజ్జవరపు హేమలకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ, సరైన ప్రణాళిక లేకుండా భారీ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల నగరంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు పెరగడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నగరాభివృద్ధి ప్రణాళికా బద్ధంగా సాగాలని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ వ్యవస్థలో అవినీతిని అరికట్టి, సమర్థులైన నాయకత్వాన్ని అందించేందుకు ప్రత్యక్ష మేయర్ ఎన్నికలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. కూటమి అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిజాయితీతో పనిచేసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భరోసా ఇచ్చారు. విశాఖపట్నాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణితో పాటు 52, 53వ వార్డుల కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీ శ్రీభరత్ పిలుపునిచ్చారు.

# తప్పుడు కుల ధ్రువపత్రాలతో ఎన్నికల్లో నామినేషన్

**జీవీఎంసీ 94వ వార్డులో ఓసీల నామినేషన్లపై కూటమి నాయకుల మండిపాటు**

**తక్షణమే అనర్హత వేటు వేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్**

గాజువాక, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

బీసీలకు కేటాయించిన వార్డులో అడ్డదార్లలో పీఠం దక్కించుకోవడానికి కొందరు అభ్యర్థులు చేస్తున్న ప్రయత్నాలు వివాదాస్పదమవుతున్నాయి. జీవీఎంసీ పరిధిలోని 94వ వార్డు ఎన్నికల ప్రక్రియలో ఓసీ కులానికి చెందిన వారు కొందరు, బీసీ కుల ధ్రువపత్రాలను సమర్పించి ఎన్నికల్లో పోటీ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని గంగవరం కూటమి నాయకులు తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గాజువాకలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ తంతును ఎండగట్టారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా కొందరు నకిలీ కుల ధ్రువపత్రాలను సృష్టించి నామినేషన్లు వేశారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వు అయిన స్థానంలో ఇతర కులాల వారు చలామణి కావాలని చూడడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్న ఇలాంటి వారిని తక్షణమే ఎన్నికల నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కేవలం అనర్హత వేటు వేయడమే కాకుండా, తప్పుడు పత్రాలు సమర్పించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను కోరారు. ఈ సమావేశంలో 94వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు చోడిపెల్లి ముసలయ్య, తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్ ఏరిపెల్లి కన్నయ్య, సీనియర్ నాయకులు కె. ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం

**నగరాభివృద్ధికి కృషి చేస్తా.. మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి ధీమా**

**దక్షిణ నియోజకవర్గ సమన్వయ సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం**

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) ఎన్నికల్లో విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ అభ్యర్థుల మధ్య సమన్వయం పెంచుతూ, ప్రతి డివిజన్‌లోనూ విజయావకాశాలనుమెరుగుపరుచుకునేదిశగాకార్యాచరణనువేగవంతం చేస్తోంది.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆశీల్మెట్టలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ మేయర్ అభ్యర్థి వరుదు కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై, అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వరుదు కళ్యాణి మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నాయకత్వంపై పార్టీకి పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. నాయకులు, అభ్యర్థులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, ప్రతి డివిజన్‌లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించాలివైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కల్యాణి సూచించారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్లను కలవడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని ప్రజల విశ్వాసాన్ని పొందేలా పనిచేయాలని అభ్యర్థులకు సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించి పార్టీ జెండాను ఎగురవేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మేయర్‌గా నగరాభివృద్ధికి బాటలు వేయడానికి తాను సిద్ధంగాఉన్నానని అభ్యర్థులంతా ఐక్యంగాపనిచేస్తేఆశించినఫలితాలుసాధించగలమని అన్నారు.



**జగన్ నాయకత్వం అండగా ఉంది: వాసుపల్లి**

మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం పార్టీ శ్రేణులకు అండగా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ విధానాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జీవీఎంసీ ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసి ప్రతి వార్డులోనూ ప్రజలను కలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉంటూ ప్రజా సమస్యలు, నగరాభివృద్ధి, సంక్షేమ అంశాలనే ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావించాలని పిలుపునిచ్చారు. ఈ సమన్వయ సమావేశంలో దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థులు సూరకాల వేణు, పీతల వాసు, దస్యంతుల సీత, చెన్నా శైలజా జానకిరామ్, మహమ్మద్ షకీల్, పెద్దగాడ బాట్లీ, సనపల రోహిణి, అలుపన లక్ష్మి భవాని, కడవల నాగమణి, దొడ్డి బాపు ఆనంద్, బొర్రా విజయలక్ష్మి రెడ్డి, వాసుపల్లి బంగారయ్య, కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, పిన్నింటి రేణుక, కోనాడ పద్మ నూకాంబ, భీశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు అప్రమత్తతతో, ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలి

**ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు**

ప్రభాతవార్త - విశాఖపట్నం

నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా డ్రైవర్లు ఎప్పటి కప్పుడు నూతన డ్రైవింగ్ మెళకువలను నేర్చుకుంటూ, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజినల్ మేనేజర్ బి.అప్పల నాయుడు సూచించారు. శుక్రవారం ఆయన మద్దిలపాలెం సిటీ డిపోను తనిఖీ చేసి, ఏపీఎస్ఆర్టీసీ రెగ్యులర్ డ్రైవర్లు, ఆన్‌కాల్ డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో పాల్గొని పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ, డ్రైవర్లు విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, పూర్తి ఏకాగ్రతతో ఉండాలని, మంచి డ్రైవింగ్ అలవాట్లను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం బస్సును సర్వీసుకు పంపించే ముందు కనీసం అరగంట ముందుగా బస్సు కండిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర ముఖ్యమైన భాగాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. బస్సులోని కండక్టర్‌తో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని తెలిపారు.

బస్ స్టేషన్లు, బస్టాపుల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున డ్రైవర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్సు ముందు భాగంలో పిల్లలు, వృద్ధులు లేదా ఇతర పాదచారులు రోడ్డు దాటుతున్నప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి, వారి భద్రతను



నిర్ధారించు కున్న తర్వాతే బస్సును ముందుకు కదిలిం చాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.

డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు ప్రతిరోజూ డ్రైవర్ల పనితీరును పర్యవేక్షిస్తున్నారని పేర్కొంటూ, డ్రైవర్లు తమ విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రమాదరహిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మద్దిలపాలెం సిటీ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాయుడు, సూపర్వైజర్ ప్రశాంతి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశుపక్ష్యాదులకు నీరు ఆహారం అందుబాటులో ఉంచండి

**సూపర్ ఎల్ నినో నేపథ్యంలో పశు పక్ష్యాదులకు అన్ని సమస్యలే**

**ప్రతి ఒక్కరూ ఒక మట్టి పాత్ర లో నీరు, వేరొక పాత్ర లోచిరుధాన్యాలు పెట్టాలి**

**ఏ జీవి అంతరించినా మానవాళికే నష్టం**

**గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి, జె వి రత్నం**

విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

పశుపక్ష్యాదులకు నీరు ఆహారం అందుబాటులో ఉంచండి అని గ్రీన్ క్లైమేట్ ఎన్జీఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఎంవిపి కాలనీలో తనను కలిసిన



విలేకరులతో ఆయన మాట్లాడారు. సూపర్ ఎల్ నినో నేపద్యంలో పశుపక్ష్యాదులకు అన్ని సమస్యలే అని వివరించారు. నీరు లభ్యం కాక, పంటలు లేకపోవడంతో ఆహారం లభించక వన్యప్రాణు లకు చాలా నష్టం జరుగుతుందని పేర్కొన్నా రు. మనం కూడా పుడమి పై ఉన్న సమస్త జీవరాశినీ కాపాడుకోవాలని, లేకుంటే మనకే నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఏ జీవి అంతరించినా మానవాళికే నష్టం వాటిల్లు తోందని ప్రతి ఒక్కరు గ్రహించాలని కోరారు. ఇప్పటికే నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇది ఇంకా తీవ్రం అవుతుందని ఆయన తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట ఒక మట్టి పాత్రతో నీరు, వేరొక మట్టి పాత్రతో చిరుధాన్యాలు పశుపక్ష్యాదులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఇంతవరకు తాము రెండు టన్నుల మేర చిరుధాన్యాలు కొండలమీద చల్లామన్నారు. వన్యప్రాణుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆనందపురం-1, బోని ఎంపీటీసీ స్థానాలకు

# తాట్రాజు అప్పారావు నామినేషన్లు

ఆనందపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని ఆనందపురం-1, బోని ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు శుక్రవారం ఆనందపురం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి పోటీ చేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు తాట్రాజు అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు. తన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచిన కూటమి నాయకులు, మండల, పంచాయతీ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.

## పద్మనాభం ప్రశాంతంగా ముగిసిన ఎంపిటీసీల నామినేషన్ల పర్వం

పద్మనాభం, అక్టోబర్ 23,ప్రభాతవార్త:



మండలంలో పలు గ్రామాల ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న నామినేషన్ల పర్వం శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు గాను 22 గ్రామ పంచాయతీల నుండి ఇరుపార్టీల నాయకులు పద్మనాభం అధిక సంఖ్యలో నాయకులను, కార్యకర్తలను తరలించి తమ బలంను నిరూపించుకున్నారు. ఎక్కడా ఎటువంటి తగాదాలు, వివాదాలు లేకుండా ఇరుపార్టీల నాయకులు పరస్పరం సహకరించుకొని ప్రశాంత వాతావరణానికి నాంది పలికారు. అయితే పోలీసులు మాత్రం అత్యుత్సాహం చూపి తమను ఇబ్బందులకు గురిచాసారని అభ్యర్థులు వాపోయారు. గతంలో చాలా సార్లు ఎన్నికల నామినేషన్లుకు పోలీసులు సహకరించారని వారు అన్నారు.ఇలాగున పోలీసులు ప్రవర్తిస్తే నాయకుల మధ్య కాకుండా పోలీసులకు,తమకు వివాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

## పద్మనాభం మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు 100 నామినేషన్లు

పద్మనాభం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు గాను పలు రాజకీయ పార్టీలకి చెందిన అభ్యర్థులు వంద నామినేషన్లు వేసినట్లు మండల స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి లక్ష్మీపతి చెప్పారు.శుక్రవారంతో నామినేషన్లు ఘట్టం ముగిసింది. అయితే టీడీపీకి 42, వైసీపీకి 40, స్వతంత్రంగా ముగ్గురు, జనసేన ఎనిమిది, బిజెపి ఆరు,బిఎస్పికి ఒకరు మొత్తం వంద మంది అభ్యర్థులు నామినేషన్లు వేసారని అన్నారు.అయితే గతంలో ఎన్నడూ వంద నామినేషన్లు పడలేదని ఇరుపార్టీల సీనియర్ నాయకులు చెప్పారు.ఈ నెల 24 న ఉదయం ఎనిమిది గంటల నుండి అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని ఎన్నికల అధికారి చెప్పారు.

## చంటిపాపతో బి తాళ్లవలస ఎంపీటీసీకి నామినేషన్ వేసిన కోరాడ శ్రావణి

పద్మనాభం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



మండలంలో బాపిరాజు తాళ్లవలస ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరుపున నామినేషన్ వేయడానికి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి ఇదే గ్రామానికి చెందిన కోరాడ శ్రావణి చంటపాపతో హాజరయ్యారు. తాను గెలుపే లక్ష్యంగా చేసుకొని మండుటెండులో తన చంటిపాపను తీసు కొచ్చి నామినేషను వేసారు.అయితే భర్త వెంకటరావు చిన్ననాటి నుండి టీడీపీ బలోపేతానికి గ్రామంలో కష్టపడి పనిచేసారు.

## ఎంపీటీసీ స్థానాలకు 47 నామినేషన్లు దాఖలు

ఆనందపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు 47 నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో తెలుగుదేశం పార్టీ నుంచి 18, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 16, జనసేన నుంచి ఆరు, భారతీయ జనతా పార్టీ నుంచి నాలుగు, స్వతంత్ర అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్ల పత్రాలను సమర్పించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది. వివిధ పార్టీల అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతుండటంతో మండలంలో పరిషత్ ఎన్నికల సందడి నెలకొంది.

## గందవరం నుండి వైసీపీలో చేరిన స్వామినాయుడు అనుచరులు

పద్మనాభం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :



మండలంలో గందవరం గ్రామం నుండి శుక్రవారం మాజీ సర్పంచ్ జి వి వి కె వర్మ ఆధ్వర్యంలో ఇదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నెలివాడ స్వామినాయుడు అనుచరులు, ఏబై కుటుంబాలు పద్మనాభంలో వైసీపీలో చేరినట్లు మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు చెప్పారు. వీరికి మాజీ ఎంపీపీ కంటుబోతు రాంబాబు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బోని సన్యాసినాయుడు, బుగత సత్యనారాయణ, ఽ.నారాయణరావు, గోవింద,ఈశ్వరరావు పాల్గొన్నారు.

## సింహాద్రి నాధునికి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో

# రెండు వాహనాల విరాళం

సింహాచలం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రెండు బొలేరో గూడ్స్ వాహనాలను విరాళంగా అందజేసింది. ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల్ కుమార్ సౌజన్యంతో సమకూరిన ఈ వాహనాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి వెంకట్రావు సమక్షంలో దేవస్థానానికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వాహనాలకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిత్య సేవా కార్యకలాపాలు, సామగ్రి రవాణా అవసరాల నిమిత్తం ఈ ఎలక్ట్రికల్ వాహనాలను స్వామివారి సేవకు వినియోగించనున్నట్లు ఈవో తెలిపారు. అప్పన్న స్వామి వారి పట్ల భక్తిప్రపత్తులతో, సేవా దృక్పథంతో వాహనాలను సమర్పించిన ఎస్‌బీఐ యాజమాన్యానికి ఆలయ ఇఓ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇన్-ఛార్జ్ డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, ఎస్‌బీఐ సింహాచలం బ్రాంచ్ మేనేజర్ తో పాటు ఇతర ఆలయ సిబ్బంది, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.